Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 169 | Thusday : 12.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :169 | గురువారం 12 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

## సూపర్ సిక్స్‌లో మరో హామీకి
# గ్రీన్ సిగ్నల్



- నేడు తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయం
- 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం
- ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదైన సందర్భంగా గురువారం తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ చేయనుంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు చేయనున్నారు. అడ్మిషన్ల పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే నిధులు జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు విధి విధానాలు ఖరారు చేస్తూ ఇవాళ జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా - మిగతా3లో



## ఇలాంటి ప్రధానిని
# చూడలేదు

- మోదీ సర్కార్‌పై ఖర్గే ఆరోపణలు
- కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసింది
- 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారు
- దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారు
- యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు.

## పోలవరం, బనకచర్లతో
# రాయలసీమ అభివృద్ధి



- మంత్రి నిమ్మల రామానాయుడు
- పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుంది
- రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి నింపే ప్రయత్నం చేస్తున్నారు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ పచ్చగా మారుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓర్వలేక వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుందని వెల్లడించారు. రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి - మిగతా3లో



## శాఖల కేటాయింపుపై
# ఉత్కంఠ

- తెలంగాణ కొత్త మంత్రుల శాఖలు ఇవే?
- వివేక్ వెంకటస్వామికి న్యాయ, కార్మిక, క్రీడా శాఖ..
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం
- వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, వాణిజ్య పన్నులు కేటాయించినట్లు సమాచారం.
- శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్:**

తెలంగాణ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఉత్కంఠ కొనసాగుతోంది. కొత్త మంత్రులకు శాఖలు ఖరారైనట్లు తెలుస్తోంది. వివేక్ వెంకటస్వామికి న్యాయ, కార్మిక, క్రీడా శాఖ.. అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం.. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, వాణిజ్య పన్నులు కేటాయించినట్లు సమాచారం. కాసేపట్లో ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది. కాసేపటి క్రితం సీఎం రేవంత్‌రెడ్డితో సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. కాగా, ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, ప్రస్తుత మంత్రుల శాఖల మార్పుపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముగిసింది. పార్టీలో సీనియార్టీ, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి, ఏ శాఖ కట్టబెట్టాలన్న దానిపై ఓ నిర్ణయానికి వచ్చింది. శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ అధిష్టానం పెద్దలతో వరుసగా భేటీ అయ్యారు. శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు శాఖల కేటాయింపుపై చర్చించారు. భేటీలో సీనియర్ మంత్రుల వద్ద, సీఎం వద్ద ఉన్న శాఖలతో పాటు ప్రాధాన్యత గల శాఖలపై కీలక చర్చలు జరిగాయి. హోంశాఖ సహా మునిసిపల్, విద్య, న్యాయ, మైనింగ్ వంటి కీలక శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉన్న నేపథ్యంలో వాటిని ఇతర సీనియర్ మంత్రులకు కేటాయించాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలుస్తోంది. కొత్తగా మంత్రివర్గంలో చేరిన ముగ్గురు మంత్రులు కొత్తవారే అయినందున వారికి ఇతర మంత్రుల వద్ద ఉన్న శాఖలను కేటాయించి, సీనియర్ మంత్రులకు న్యాయ, హోంశాఖ, విద్యా శాఖలను ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో కొందరు మంత్రుల పనితీరు పరిగణనలోకి తీసుకుని శాఖల మార్పు చేయాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం



## పాకిస్థాన్‌ను లాడెన్ సేఫ్ అని ఎందుకు అనుకున్నాడు

- భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రశ్నించారు.
- ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను
- అది కేవలం భారత్-పాక్ సమస్యే కాదు
- ఉగ్రవాదం గురించే అదంతా
- అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది"

## కేసీఆర్‌పై
# ప్రశ్నల వర్షం

- 50నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్
- కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ
- ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది.
- ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా?
- కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేసిన కేసీఆర్
- ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారు
- బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశం



## నేటి నుండి రాంప్,మండీల ద్వారా
# మామిడి కొనుగోలు చేసుకోవచ్చును.
## రాంప్- ట్రేడర్స్ - మండిలు వారు
## మార్కెట్ ఏ డి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11:**
నేటి నుండి రాంప్,మండీలు వారు మామి డి కొనుగోలు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యా ధరి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధు సూదన్‌రెడ్డిలతో కలిసి రాంప్, మండీలు ద్వారా మామిడి కొనుగోలు అంశాల పై రాంప్,మండీల వ్యాపారస్తులు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి రాంప్, మండీలు వారు మామిడి కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు. రాంప్, మండిల వ్యాపారస్తులు తప్పని సరిగా మార్కెట్ ఏడి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మామిడికాయలు కొనుగోలు చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోతాపూరి మామిడికి మద్దతు ధర ప్రకటించిన దీన్ని పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగేలా రాంప్, మండిల వ్యాపారస్తులు సహ కరించాలన్నారు. రాంప్, మండీల వారు ఏ రైతుల నుండి ఎన్ని టన్నుల కొనుగోలు చేశారు. రైతు పేర్లు మామిడికాయల లారీలు ఏ కంపెనీకి లేదా ఇతర రాష్ట్ర లకు వెళుతున్నా అంశాలను,ప్రాసెసింగ్ కంపెనీ వద్ద షిఫ్ట్‌లు వారీగా విధులు నిర్వహిస్తు న్న ఇన్చార్జిలను నియామకం చేయడం జరుగుతుందని అందులో ఒకరు కచ్చి తంగా ఆర్ ఎస్ కే ఇంచార్జ్ ఉన్న సమ యంలో ఆ ప్రాసెసింగ్ కంపెనీ వద్దకు అందిన రైతుల పూర్తి వివరాలలో గ్రామం, మండల వాహనం నెంబరు, క్వాంటిటీ, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత ఫోన్ నంబర్లను ప్రొఫార్మా నందు పూర్తి వివరాలను ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పర్యవేక్షణను నియామకం కాబడ్డ ఉద్యాన,వ్యవసాయ, ఏ పి యం లు,ఏ పి ఓ లు నమోదు చేయాలన్నారు. ప్రాసెసింగ్ కంపెనీలు 8 రూపాయలురాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులకు ప్రోత్సాహ కంగా రూ.4అందజేయడం జరుగుతుంద ని తెలిపారు.రాంప్,మండి వ్యాపారస్తులు మాట్లాడుతూ లారీల బడుగుల,కూలీలు రేట్లు ఎక్కువగా ఉన్నాయని దానికి అను కూలంగా రేటు ఇవ్వాలని కలెక్టర్ దృష్టి తీసుకురాగా మీ సమస్యలన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగిందని లారీల బాడుగులు కూలీల రేట్లుకు సంబంధించి అనాల సిస్ చేసిన తర్వాత మీతో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి మార్కెటింగ్ పరమేశ్వర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు, రాంప్, మండిల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అధినేత పై అభిమానం చాటుకున్న టిడిపి నేత

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 11:**
కుప్పం మున్సిపాలిటీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఐ టీడీపీ నేత వాసు సీఎం చంద్ర బాబుపై తన అభిమానాన్ని చాటుకున్నారు. తన చేతిపై చంద్రబాబు టాటూ వేసుకు న్నారు. అధికారం లో ఉన్నా లేకున్నా ప్రాణం ఉన్నంతవరకు టీడీపీలోనే ఉంటానని వాసు తెలియజేశారు.

మామిడి రైతులను రోడ్డెక్కే స్థితి రానీయకండి..
## జిల్లా కలెక్టర్‌కు మామిడి రైతు సంక్షేమ సంఘం విజ్ఞప్తి.

**పలమనేరు,ఎచిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**
7వ తేదీన,...నెం.డిడిహెచ్/మ్యాంగో/2025.. సబ్సిడీ 4 కల్పిస్తూ, ప్రభుత్వ నిర్ణయం పకడ్బం దీ అమలుకోసం, రైతులకు తోడ్పాటు కల్పించేందుకు పలు విభా గాల సమన్వయంతో 14 పేజీలు ఉత్తర్వులు పంపడం అభినందనీయం. ఇది ఎంతో ఉపశమనంగా ఉంటుందని మేము భావిస్తున్నాం. అయితే నేటికీ ఫ్యాక్టరీ యజమా నులు కొందరు, మండీలు సైతం ఏకపక్షంగా, లెక్కలేనితనంగా ప్రవర్తిస్తున్న తీరు గర్హనీయంగా ఉంది. ప్రభుత్వ నిర్ణయాన్ని పెడచెవిని పెట్టడం, మరి కొందరు ప్రభుత్వ ఉత్తర్వులకు వక్ర భాష్యాల చెబుతున్న ఫ్యాక్టరీ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. 1రైతులకు సాయం అందించేందుకు ఫ్యాక్టరీల వద్ద నియమించిన అధికారులపై దౌర్జన్యం చేస్తూ ( ట్రెస్ పాస్ అంటూ) మీ ఉత్వర్వు లకే వక్ర భాష్యం చెబుతున్న "సన్నిధియా జ మాన్యం"ను తక్షణం అరెస్టు చేయాలి. ఫ్యాక్టరీ లైసెన్స్ రద్దు చేయాలి. 2. ఇంకా తెరవని గుజ్జు పరిశ్రమలను వెంటనే తెరి పించాలి 3.ప్రభుత్వ సిబ్బంది తో.రిజిస్టర్ చేయించకుండా తమ ట్రేడర్స్ నుండి దొడ్డి దారిలో కాయలుతెప్పిస్తూ రైతులను అవ మాని స్తున్నారు. దీన్ని సరి చేయాలి. 4) నేటికీ ధరల పట్టిక ప్రదర్శించక, రైతులతో దురుసుగామాట్లాడుతూ,5 మాత్రమే ఇస్తాం అంటూ బుకాయిస్తున్న సిద్ధార్థ ఎండి రఘురాంపై క్రిమినల్ కేసుపెట్టాలి. 5) నేటికీ పలుమండీలలో,ర్యాంపుల వద్ద,4( ఉదా.. దామలచెరువు) కొనుగోలు చేయడం దారుణం. సంబధిత మండీలు, ర్యాంపుల యజమానుల పైచర్యలు తీసు కోవాలి..6) సమస్యాత్మకంగా వున్న ఫ్యాక్ట రీల వద్ద డిఎస్పీ స్థాయి పోలీస్ అధికారులను నియమించాలి.ఆనందనాయుడు, కన్వీనర్ డా.టి.జనార్దన్.ఉమాపతి నాయుడు కన్వీనర్ మామిడి రైతుల సంక్షేమ సంఘం,ఉమ్మడి చిత్తూరు జిల్లా

# 40 ఏళ్లుగా అమ్మవారి ఉపాసకులుగా
## అలంకరణలో దిట్ట లోక ప్రభు



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**
సత్యవేడు గంగమ్మ రూప దర్శనం ఏడాదిలో రెండు రోజులు పాటే దొరుకుతుంది.. ప్రధానం గా ప్రతి ఏటా సత్యవేడు గంగమ్మ జాతర వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిం దే.. అమ్మవారి అలంకరణ, ఇతర నగలు, గత సంప్రదాయాలకు ఏమాత్రం మచ్చ లేకుం డా... అమ్మవారి అలంకరణ చేయడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సత్యవేడు పట్టణా నికి చెందిన ఆర్ లోక ప్రభు.. అమ్మవారి రూపాన్ని చూస్తే.. భక్తులు రెండు చేతులెత్తి నమస్క రించేటట్లు ఈయన తీర్చిదిద్దుతారు మహిషాసుర మర్దిని అవతారంలో... చెడుపై మంచికి సంకేతం పలుకుతూ అమ్మవారి అలంకరణ నయనంతకారంగా ఉంటుంది సాధారణంగా ఉత్సవాలు వస్తే.. స్వామి అమ్మవార్లను అలంకరించి వివిధ వాహనాల్లో అమర్చి ఊరేగిస్తుం టారు అయితే జాతర వస్తే... అమ్మవారిని రజకులు వంతులు వారిగా మోస్తూ... పురవీధుల్లో ఊరేగిస్తూ వస్తుంటారు అమ్మవారిని తల మీద మోసే... వారికి భారం లేకుండా అలంకరిం చడం... భక్తుల మనోభావాలకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా అలంకరించడం ఒక్క లోక ప్రభుకే సాధ్యం... ఒకటా రెండా... ఏకంగా 40 ఏళ్లుగా క్రమం తప్పకుండా జాతర అంటేనే... లోక ప్రభు గుర్తుగా.. అమ్మవారి అలంకరణ విశేషంగా ఉంటుంది... మల్లెలు.. సంపెంగ, రోజా తదితర పుష్పాలతో పాటు నేటి ఆధునిక ప్లాస్టిక్ పుష్పాల తో అలంకరణ భలే భలేగా ఉంటుంది... తన తండ్రి పండారు సుబ్రహ్మణ్యం దగ్గర శిష్యరికంగా... ఉండి అమ్మవారి అలంకరణ చేసే విషయంలో లోక ప్రభు మంచి ప్రతిభను చాటుతున్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన విజయవంతం.
## వైఎస్ షర్మిలారెడ్డి రాకతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం.





**హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 11:**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటన విజయవంత మైంది. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి సాయి ఆరామం ఫంక్షన్ హాల్ లో శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీకార్యకర్తల సమీక్షా సమా వేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆమెతోపాటు రాష్ట్ర నాయకులు, శ్రీ సత్య సాయిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా, హిందూపురం కోఆర్డి నేటర్ కిఫాయతుల్లా తోపాటు అన్ని నియోజకవర్గాల కోఆర్డి నేటర్లు హాజరయ్యారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో షర్మిలారెడ్డి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యామ్న యం కాంగ్రెస్ పార్టీ మాత్రమే.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వా న్ని, కేంద్రంలో వున్న బీజేపీ నిర్లక్ష్యాన్ని ఎండగట్టే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ, జనసేన పార్టీలకు బీజేపితో మిత్ర బంధం ఉంటే, ప్రతిపక్ష వైసీపీకి అక్రమ సం బంధం ఉందని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తుంటే ఈ మూడు పార్టీలు నోరు మెదపవు. బీజేపి అంటే బాబు, జగన్ ,పవన్ అని ఏద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త కష్టించి పనిచేసి ప్రజలలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభ వానికి సంసిద్ధులు కావాలని పేర్కొన్నారు.డిసిసి అధ్యక్షులు జిల్లా కేంద్రంలో ప్రతినెల కోఆర్డినేటర్లతో కనీసం ఒక్కసా రై లనా సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అదే విధంగా కో ఆర్డినేటర్లు కూడా తమ తమ నియోజక వర్గాలలో మండల కన్వీనర్లతో నెలకు కనీ సం 8 కార్యక్రమాలు చేయ వలసి ఉంటుందని ఆమె ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ పార్టీలున్న ప్రయోజనం లేదన్నారు. ప్రత్యే క హోదా తేవడానికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ విషయాలను కార్యకర్తలు గుర్తు పెట్టుకొని ప్రజాప్రయోజనాల చేకూర్చే విధంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్. ఇనాయతుల్లా మాట్లాడు తూ రాష్ట్ర - దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి ప్రజలే ఆత్రుత కనపరు స్తున్నారని,కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుకు దేశ ప్రజలు ఆశపడుతున్నార ని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినే టర్లు, జిల్లా అసంఘటిత కార్మికులు చైర్మెన్ ,రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు, ఓబీసీ మహిళ చైర్మన్,మైనార్టీ జిల్లా అధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## టిడిపి తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ
# తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్11:**
శ్రీకాళహస్తిమండలంలోని ఊరందూరు గ్రామంలో టిడిపి తిరుపతిపార్లమెంట్ సెక్రటరీ తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, జన్మ దిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. టిడిపినాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబం ఎంతో కష్టపడ్డారన్నారు. అనంతరం మండల నాయకులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బత్తిరెడ్డి, పాపిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు విజయ్‌కుమార్, తొట్టంబేడు మండ ల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజు నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, నాగమల్లి దుర్గాప్రసాద్, జయ చంద్ర నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి
# బండి సంజయ్ కుమార్‌ని సత్కరించిన తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**



శ్రీకాళహస్తి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తిరుపతి పట్టణం నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పాలనపై పత్రిక విలేకరుల సమావేశం లో బండి సంజయ్ కుమార్ తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శాలువతో సత్కరించారు. అనంతరం బిజెపి ముఖ్య నాయకులతో కలసి సమావేశం లో పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి సభ గోడ పత్రికలను ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**
శ్రీకాళహస్తి వైయస్ షర్మిల రెడ్డి సభ గోడ పత్రికలను ఆవిష్కరించిన తిరుపతిజిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు ఈనెల 13న శుక్రవారంనాడు శ్రీకాళహస్తి నియోజక వర్గం నందు జరుగు వైఎస్ షర్మిల రెడ్డి సభ గోడ ఆహ్వాన పత్రికలను తిరుపతి జిల్లా డీసీసీఅధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళిందర్, శబరి రాజన్, గురుమూర్తి, సీతా రాం, భాస్కర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, ఆంటోనీ, చందు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్లోకి దూరిన నాగుపాము



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**
ఓ నాకు పాము ద్విచక్రవాహనంలోకి దూరి అందరిని భయభ్రాంతులకు గురి చేసింది.స్కూటర్ లిస్టు కథనం మేరకు... పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రం కు చెందిన మునిరత్నం తనసొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లాడు పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్ళేం దుకు వాహనం వద్దకు వచ్చాడు అయితే అప్పటికే నాగుపాము వాహనం లోకి ప్రవేశించి ఉండడాన్ని గమనించిన అతను కేకలు పెట్టుకుంటూ పరుగులు తీశాడు, స్థానికులు వచ్చి నాగుపామును అక్కడి నుంచి తరిమేశారు. దీంతో అందరూ ఊపిరిపించు కున్నారు.

## సబ్సిడీతో కూడిన వేరుశనగ విత్తనాలు
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 11:**
అన్నమయ్యజిల్లా పీలేరు సబ్సిడీతో కూడిన వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు మండలం దొడ్డిపల్లి ఇన్చార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధ వారం ఆయన దొడ్డిపల్లి గ్రామం సచివాలయపరిధిలో ఖరీఫ్ సీజన్ లో రైతులకు నారాయణి, కె 6 మేలైన విత్తనకాయలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి పీలేరునియోజ కవర్గశాసనసభ్యులు నల్లారికిషోర్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను ఒక్కొక్కటి అమలుపరుస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులపక్షపాతిగా, సకాలంలో నాణ్యమైనవేరుశనగ విత్తనాలు నారాయణి రూ.17 10, కె 6రూ.1674 ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సబ్సిడీ రూపంలో రైతులకు అందిస్తుం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, వీరబోయిన బాల చంద్ర,తూగంటి రెడ్డప్ప, ఆదినారాయణ రెడ్డి, రామకృష్ణ. విలేజ్ హార్టికల్చరల్ అసిస్టెంట్ రాజేష్, వీఆర్‌ఏ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి
## సర్వసభ సమావేశంలో ప్రజాప్రతినిధులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**
అధికారులు ప్రజలసమస్యలపై దృష్టి సారించాలని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. బుధ వారం స్థానిక మండల పరిపాలన భవనంలో ఎంపీపీగాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంవత్సర కాలంగా మండలంలో పలు సమస్యలు తీష్ట వేసి ఉన్నాయని అధికారులు అందుబాటులో ఉండి వాటి పరిష్కార మార్గం వైపు దృష్టి సారిం చాలని కోరారు. స్థానిక ఆసుపత్రు నందు సిబ్బందిని నియమించి ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ వహిం చాలన్నారు. మండలానికి మరిన్ని వేరు శనగ విత్తనాలు తీసుకొచ్చి రైతులకు పంపిణీ చేయాలన్నారు. మండల అభి వృద్ధిలో ఎంపీటీసీ సర్పంచులు భాగస్వా ములోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా ఉన్నతాధికారులు తగు చర్యలు, తీసుకోవాలని ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహులు యాదవ్ అధికారులను కోరారు. అనంతరం ఆయా శాఖ అధికారు లువారి పనితీరునుసభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తహసిల్దార్ హనుమంతు ఎంఈఓ కేశవరెడ్డి వ్యవసాయ అధికారిని జ్యోతి అమ్మ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో దూడ మృతి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11:**
చిరుతదాడిలో దూడ మృతిచెందిన సంఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసు కుంది. చౌడేపల్లి పరిధిలోని గోసల గురప్ప ల్లికి చెందిన కుమార్ అతని కుటుంబంతో సమీపంలోని అంకాలమ్మ కొండవద్ద కాపురం ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి వర్షం కురిచేయడంతో పశువులను పాకలో కట్టేసి గోసలకూరపల్లికి వచ్చేశారు. తెల్లవారి వెళ్లి చూడగా ఓ దూడను చిరుత చంపి తినేసి వెళ్లిపోయింది. ఈ మేరకు ఫారెస్ట్ అధికారిని ఇంద్రాణి పంచ నామా చేయగా పశువైద్యాధికారి పవన్ పోస్టు మార్టంనిర్వహించి దూడను ఖననం చేశారు. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో గల రైతులందరూ చిరుత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారిని ఇంద్రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# 'కిషన్‌రెడ్డి, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ఫ్యామిలీపై అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని కామెంట్స్ చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

**కిషన్ రెడ్డిపై ఫైర్**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు



ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. 'కిషన్‌రెడ్డి, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే. నేను అధికారంలో ఉ?న్నంత వరకూ కాంగ్రెస్ పార్టీలోకి కేసీఆర్ కుటుంబానికి నో ఎంట్రీ. కేసీఆర్ కుటుంబ సభ్యులే తెలంగాణకు శత్రువులు. నేను ఉన్నంత వరకు కవితకు కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు. కవిత చేస్తున్న దంతా అసెంబ్లీ రౌడీ సినిమా తరహా డ్రామా. ?కేటీఆర్ చెప్పినట్టే కిషన్‌రెడ్డి నడుచుకుంటున్నారు. తెలంగాణపై ఒక్కరోజు కూడా కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదు. రీజినల్ రింగ్ రోడ్డు సహా అనేక ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు భూసేకరణ నేనే క్లియర్ చేశాను. సామాజిక అంతరాలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుంది. నక్సలిజం ఎప్పటికీ అంతం కాదు. ఇప్పుడు కొంత తగ్గినా వివిధ రూపాల్లో మళ్లీ వస్తుంది' అని చెప్పుకొచ్చారు.

**11 శాఖల్లో ఏది.. ఎవరికి?**

మంత్రులకు శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్ క్లారిటీ ఇ?వ్వడంతో కొత్త చర్చ మొదలైంది. ప్రస్తుతానికి సీఎం రేవంత్ వద్ద కీలకమైన విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖ, క్రీడా శాఖతో పాటు 11 శాఖలు ఉన్నాయి. ఈ శాఖల్లో ఏయే శాఖలు కొత్త మంత్రులకు కేటాయిస్తారనేది ఆసక్తికరంగా మారింది. విద్యాశాఖ, హోంశాఖపై ప్రధానంగా చర్చ నడుస్తోంది.

నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్.. ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!

**హైదరాబాద్ :** జేఎన్టీయూలో బీబీఏ చదవాలనుకుంటున్న విద్యార్థులకు వర్సిటీ షాక్ ఇచ్చింది. జేఎన్‌టీయూ వర్సిటీ కోర్సుల్లోంచి బీబీఏ కోర్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్లు లేని కారణంగా బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (బీబీఏ) కోర్సును రద్దు చేస్తున్నట్టు వర్సిటీ యాజమాన్యం ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తీసివేయాలని ఉన్నత విద్యా మండలిని జేఎన్టీయూ కోరింది.దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ల, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ 'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్‌లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో



వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.

# ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు

**హైదరాబాద్ :** ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది.ఇటీవల హైదరాబాదులో హైడ్రా కు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు.ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న



ఇబ్బందులను వివరించారు.." వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్లు మా కాలనీలలో నిల్వ ఉంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని" ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ఫ్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలిగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

## కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం



**హైదరాబాద్:** బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

**ఆనకట్టల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది.. ప్రశ్నించిన కమిషన్**

విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్ బదులిచ్చారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందని.. అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు.

## సూపర్ సిక్స్‌లో మరో హామీకి గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.

తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడికి వెళ్లే పిల్లలందరికీ తల్లికి వందనం అందుతుందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు చేశామని పేర్కొన్నారు

## పోలవరం, బనకచర్లతో రాయలసీమ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. కల్లూరు మండలం తడకనపల్లెలో రూ.678.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. రూ.141 లక్షలతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుంచి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పాల్గొన్నారు. తడకనపల్లి గ్రామం మహిళలు దేశానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చి, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తర్వాతే మహిళలకు పూర్తిస్థాయిలో స్వాతంత్రం వచ్చిందని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకాన్ని సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచిన పెన్షన్ అందించామని వెల్లడించారు మంత్రి నిమ్మల రామానాయుడు. రూ.1000లు పెన్షన్ పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కర్నూలు జిల్లాలో 2294 పనుల కోసం రూ.2014 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. 5653 హెక్టార్ల డ్రిప్‌ను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. రూ.3800 కోట్లు హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశామని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, తట్ట మట్టి కూడా తీయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మోటార్లను సైతం పూర్తి స్థాయిలో వాడుకోలేదని చెప్పారు. 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే, అందులో కర్నూలు జిల్లాకే 30 శాతం పోస్టులు కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

-మొదటిపేజీ తరువాయి

జరిగిన భేటీలో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయడానికి సహకారం కావాలని కోరగా.. అంగీకరించినట్టు చెప్పారు. శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి.. తదుపరి పనులు మొదలు పెట్టాలని చూస్తున్నామన్నారు. ఆర్మీలో ఉన్న కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థమాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యూటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. పరీక్షిత్ మెహరాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ని గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని తెలిపారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రంలో చేపట్టిన అన్ని సొరంగాల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని వివరించారు. వీటి ద్వారా 44 కి.మీ మొత్తం సొరంగం భూమిపై నుంచే.. భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితి తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపకరిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితి అంచనా వేయొచ్చన్నారు. హెలికాప్టర్‌కు లైడార్ కూడా ఏర్పాటు చేసి సర్వే చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. వైమానిక దళ హెలికాప్టర్లు, పవన్ హన్స్ హెలికాప్టర్ల సాయం కూడా అడిగామన్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రొఫెసర్ తివారీ, ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ సహకారం కూడా తీసుకుంటామన్నారు. జులై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. "44 కి.మీ ఎస్ఎల్‌బీసీ సొరంగం మధ్యలో గాలికూడా చొరబాటుకు అవకాశం లేకుండా నిర్మాణం చేపట్టారు. ఇరుక్కు పోయిన టీబీఎం తీయడానికి సాధ్యం కాదు కాబట్టీ .. పక్క నుంచి సొరంగం తవ్వకం చేపడతాం. సీతారామ, దేవాదుల ఇంకా పెండింగ్‌లో ఉన్న అన్ని టన్నెల్ ప్రాజెక్టులకు కొత్త టెక్నాలజీ ఉపయోగించి పూర్తి చేస్తాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన మున్సిపల్ కమిషనర్





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 11:** రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కె. తేజశ్రీని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అభినందించారు. విశాఖపట్నంలో ఈనెల 16న యోగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు ఎంపికైన చిన్నారిని అభినందించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ చిన్నారి తేజశ్రీ కుప్పం పరిధిలోని జయప్రకాశ్ రోడ్డు నందు నివాసముంటున్న శ్యామల, కృష్ణంరాజుల కుమార్తె అని తెలిపారు. చిన్నతనం నుండి యోగ పట్ల ఆసక్తి పెంచుకొని ఉత్తమ ప్రతిభ కనపరిచినందున రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నారి ఎంపికైందని వివరించారు. యోగ నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకుని నిరంతర సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిన్నారిని ఆయుష్ డాక్టర్ డి హేమలత, యోగ మాస్టర్ బి పవిత్ర తదితరులు అభినందించారు.

## ఘనంగా అమ్మవారి మండల పూజ...





**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11:** వీకోట మండలం పాము గాని పల్లి పంచాయతీ గుమ్మిరెడ్డి పల్లి గ్రామంలో గత ఏప్రిల్ మాసంలో గ్రామ దేవత శ్రీ పెద్దపులి గంగమ్మ ఆలయం ప్రారంభం మరియు కుంబాభిషేకం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజాది కార్యక్రమాలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసినదే. అందులో భాగంగా నాటినుండి నేటి వరకు 48 రోజులు గ్రామంలోని మహిళలు పురుషులు, బాలబాలికలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నిత్యం ధూప దీప నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించినారు. నేటితో అమ్మవారి మండల పూజ పూర్తి అయిన సందర్భంగా , గ్రామంలోని మహిళలు పాల కడవలతో మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని అభిషేకించినారు. ఈ ఆలయానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి జి విచ్చేసి అమ్మవారి విశేష పూజల్లో పాల్గొని అమ్మవారికి మహా మంగళ హారతులు సమర్పించి అమ్మవారి కైంకర్యాల్లో పాలుపంచుకోవడమే కాకుండా గ్రామస్తులతో కొంత సమయం దేవుళ్ళు మరియు దేవాలయాల ప్రాముఖ్యత గురించి ఉపన్యాసం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పురుషోత్తమ నాయుడు, శ్రీ విజయలక్ష్మి గ్రూప్స్ అధినేత దామోదర్ రెడ్డి, పెద్దపులి గంగమ్మ ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్ శర్మ మరియు గ్రామంలోని పెద్దలు, గ్రామస్తులు, అదే విధంగా గుమ్మిరెడ్డిపల్లి గ్రామం చుట్టుపక్కల గ్రామస్తులు, వీకోట పట్టణవాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అనంతరం తీర్థప్రసాదాల స్వీకరించి... అమ్మవారి దయ కృప కటాక్షాలకు పాత్రులైనారు.

## బాలికల అభివృద్ధికి కృషి చేయాలి



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్11:** వరదయ్యపాలెం మండలం ఐసిడిసి ప్రాజెక్టులో భాగంగా ప్రత్యేకమైన సమ్మర్ ప్రోగ్రాం కిషోర్ వికాసంప్రోగ్రాం గత మే 2 నుంచి జూన్ 10 వరకు వారానికి రెండు రోజులు చొప్పున 12 సెషన్స్ నిరాటకంగా దిగ్విజయంగా విజయవంతంగా,ఈ కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం బాలికల విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్య భద్రతపోష కాహార నిర్వహణ ఆత్మరక్షణ బాల్యవివా హాల నిర్మూలన పోక్షో చట్టం అవగాహన యోగ జీవన ఉపాధి అవకాశాలు సైబర్ మరియు ఆన్లైన్ భద్రత ఆర్థిక నిర్వహణ ఎలా 12 అంశాలపై నిరాటకంగా నిరంతరం ఐసిడిసి వారి ఆధ్వర్యంలో జరిగింది. కిషోరి వికాసం మంగళవారం శాతంబెడు జరిపించాం మహిళా పోలీస్, సూపర్ వైసర్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు. సెషన్ -3 ఈ రోజు ఇందులో 11-18 ఇయర్స్ ఆడ పిల్లలని పిలిచి సెషన్ - 3 బాల్య వివాహాలు గురించి తెలియచేసి, ర్యాలీ నిర్వహించాము ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మని ఎంఎల్ హెచ్‌పి శారద ఏఎన్ఎం సెల్కుమారి అంగనవాడి సూపర్వైజర్ శిల్ప, భజవతి, మహిళ పోలీస్ అధికారి ప్రత్యూష, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వయోజన బాలికలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీలు మానవహారాలులో పాల్గొన్నారు.

# భారత కెప్టెన్ ఒక సూపర్ స్టార్.. కానీ అతడిని మిస్ అవుతారు: ఓలీ పోప్




టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ ఓలీ పోప్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మైదానంలో ఎంతో యాక్టివ్‌గా ఉండే విరాట్ కోహ్లి సేవలను భారత్ మిస్ అవుతుందని పోప్ అభిప్రాయపడ్డాడు. అదేవిధంగా ప్రస్తుత భారత జట్టులో యంగ్ టాలెంటెడ్ ఆటగాళ్లు ఉన్నారని అతడు కొనియాడాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు కోహ్లి టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌కు వరకైనా కొనసాగాలని విరాట్‌ను సెలక్టర్లు కోరినప్పటికి అతడు మాత్రం తన మనసును మర్చుకోలేదు. అతడితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెడ్ బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి షాకిచ్చాడు. దీంతో టీమిండియా టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నియమితుడయ్యాడు. అదేవిధంగా సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి యువ ఆటగాళ్లు తొలిసారి భారత టెస్టు జట్టులోకి చోటు దక్కగా.. కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత పునరాగమనం చేశాడు. ఇప్పటికే ఇంగ్లండ్‌పై గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు.. ప్రాక్టీస్‌లో మునిగితేలుతోంది. ఇంగ్లండ్ వంటి కఠిన పరిస్థితుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలోని యంగ్ టీమిండియా ఎలా రాణిస్తుందో అందరూ ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో ఓలీ పోప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఇది యువ భారత జట్టు. కానీ ఈ జట్టులో అద్బుతమైన ఆటగాళు ఉన్నారు. చాలా మందికి కౌంటీల్లో ఆడిన అనుభవం కూడా ఉంది. అదేవిధంగా కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ టాలెంట్ కోసం మనందరికీ తెలుసు. అతడొక సూపర్ స్టార్. అయితే స్లిప్‌లో నిలబడి ప్రత్యర్థి బ్యాటర్లను ఏకగ్రాతను కోల్పోయేలా చేసే విరాట్ కోహ్లి సేవలను మాత్రం భారత్ కోల్పోతుంది. అయినప్పటికీ భారత జట్టు అన్ని విభాగాల్లో సమతూకంగా ఉంది. వారిని ఎదుర్కొనేందుకు మా ఆటగాళ్లు కూడా సిద్దంగా ఉన్నారు అని చెప్పుకొచ్చాడు. కాగా ఈ సిరీస్‌లో తొలి టెస్టు జూన్ 20 నుంచి 24 వరకు లీడ్స్ వేదికగా జరగనుంది.

# ఆసీస్ స్టార్ ఓపెనర్ అత్యంత చెత్త రికార్డు.. బుమ్రా సరసన

లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా దారుణమైన ప్రదర్శన కనబరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే ఖవాజా పెవిలియన్‌కు చేరాడు. మార్నస్ లబుషేన్‌తో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఖవాజా.. ప్రోటీస్ బౌలర్లను ఎదుర్కొనేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా స్పీడ్‌స్టార్ కగిసో రబాడ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి ఖవాజా ఔటయ్యాడు. ఇక ఈ మ్యాచ్‌లో డకౌటైన ఖవాజా ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐసీసీ టోర్నీ ఫైనల్లో అత్యధిక డకౌటైన ఆటగాడిగా జస్ప్రీత్ బుమ్రా, తిలకరత్నే దిల్షాన్, మెకల్లమ్ సరసన నిలిచాడు. బుమ్రా, దిలాన్ష్, మెకల్లమ్ ఐసీసీ ఈవెంట్ల ఫైనల్లో రెండు సార్లు డకౌట్ కాగా.. ఖవాజా సైతం సరిగ్గా రెండు సార్లు ఎటువంటి పరుగులు చేయకుండా ఔటయ్యాడు. కాగా ఆసక్తికరంగా డబ్ల్యూటీసీ ఫైనల్ 2023లో కూడా ఖవాజా డకౌటయ్యాడు.

ఐసీసీ టోర్నీ ఫైనల్లో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్లు వీరే..

జస్ప్రీత్ బుమ్రా - 2
తిలకరత్నే దిల్షాన్ - 2
ఉస్మాన్ ఖవాజా - 2
బ్రెండన్ మెకల్లమ్ - 2
మొయిన్ అలీ - 1

**కష్టాల్లో ఆసీస్..**



కాగా ఫైనల్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ బ్యాటర్లకు సఫారీ పేసర్లు చుక్కలు చూపిస్తున్నారు. ప్రోటీస్ బౌలర్ల దాటికి కంగారులు కేవలం 67 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డారు. ఇప్పటివరకు రబాడ, జానెసన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

### యువతకు ఆదర్శం గువ్వల రమేష్ రెడ్డి

## ఘనంగా జన్మదినవేడుకలు



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి యువతకి ఆదర్శ ప్రాయుడని పలువురు కొనియాడారు. బుధవారం ఆయనజన్మదినం సందర్భంగా అభిమానులు తెలుగుదేశం పార్టీనాయకులు స్థానిక బస్టాండ్‌లో వేడుకగా నిర్వహించారు. బాణాసంచాలు పేల్చితమ అభిమానాన్ని చాటుకున్నారు. బస్టాండ్లో అన్నదాన కార్యక్రమం జరిగిన తర్వాత ప్రభుత్వాసుపత్రిలో రోగులకుపండ్లుపాలు బన్ను పంపిణీ చేశారు. అదే విధంగా మదనపల్లి రక్తదాన నిధికి పలువురు తెలుగుదేశం పార్టీనాయకులు రక్తదానంచేశారు. ముక్కుసూటి తనంకుండ బద్దలైన ట్లు మాట్లాడే తత్వం గువ్వల రమేష్ రెడ్డి సొంతమన్నారు.అందరిమంచి కోరేఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, పూల చంద్ర మౌళి, గిరిరాజు, సుధాకర్ రెడ్డి అనూష్ అర్జున్, పార్థసారధి నాయుడు, బోయకొండసుబ్బు సుబ్రహ్మణ్యం రాజు సోము రెడ్డి, ధర్మ తేజ కుమార్ రెడ్డి, పంజానిపల్లి, బాబు వెంకట రమణ, వేలూరు సుబ్రహ్మణ్యం, గిరినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గువ్వల రమేష్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 11:** ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన చౌడేపల్లిలో చోటే చేసుకుంది. ఎస్సై నాగే శ్వరరావు కథనం మేరకు... మండల కేంద్రమైన చౌడేపల్లి పట్టణంలోని బజారు వీధిలో గల అమర్నాథ్ కుమారుడు అమ రావతి విశ్వతేజ తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు, ఈ క్రమంలో ఈనెల 7న విద్యార్థి ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు ఎంతకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతికినా ప్రయోజనం లేదు దీంతో విద్యార్థి తండ్రి అమరనాథ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## శ్రీజ పాలమిత్రల శిక్షణ అవగాహన కార్యక్రమం



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11:** వీకోట మండలంలో నిర్వహించిన జైకా ప్రాజెక్ట్ సహకారంతో శ్రీజ పాలమిత్ర సభ్యుల శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని మండల మహిళాసమాఖ్య కార్యాలయం- వి.కోటలో ఘనంగా నిర్వహించారు. వీ.కే పట్టపల్లి పాలశీతలీకరణ ప్రాంతంఏరియా మేనేజర్ ఏ.రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ శ్రీజగ్రామస్థాయి శ్రీజమహిళాపాలసరఫరా సభ్యులకు, వినియోగదారులకు మధ్య ఒక వారధి లాంటి, గ్రామస్థాయి మహిళా పాల ఉత్పత్తిదారుల నుంచి పాల సేకరణ జరుగుతుందని అలాగే పాలమిత్రాలు గ్రామస్థాయి పాలసేకరణ కేంద్రంలో ప్రతి ఒక్కరి పాలను పరీక్షించి,నాణ్యత ప్రమా ణాల ఆధారంగా ఫ్యాట్ 3 పైన, ఎస్.ఎన్. ఎఫ్ 8 పైన ఉన్న పాలను మాత్రమే సేకరించాలని,పాల నాణ్యత పెరుగుదల కోసం, పాల నాణ్యత పెరుగుదల కోసం ఆవులకు నాణ్యమైన శ్రీజ క్యాటిల్ ఫీడ్,మినరల్ మిక్చర్,వాడాలని చెప్పడం జరిగింది. ప్రతి రోజు ప్రతి షిఫ్ట్ పాల సేకరణ తరువాత డేటా 100% జిపిఆర్ఎస్‌లో పంపాలని చెప్పడం జరిగింది.అలాగే ఏరియా పి.ఐ. బి రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి పాలమిత్ర ప్రతిరోజు పాలసేకరణ తర్వాత వచ్చు ఆర్ఎంఆర్డి మెసేజ్ క్రాస్ చెకింగ్ చేసుకోవాలని, పాల సేకరణ సమయం నందు ఫిల్టర్ సెట్స్ వాడాలని, స్వచ్ఛమైన మరియు నాణ్యమైన పాల ఉత్పాదనలో పాల సేకరణ కేంద్రంలో అందరూ మహిళా సభ్యులు పాలు పితకడం కోసం, పాల సేకరణ కేంద్రానికి సరఫరా చేయడానికి స్టెన్లేస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలు తీసుకు రావాలని, పాలు పితికిన 15 నిమిషాల లోపు పాల సేకరణ కేంద్రానికి సరఫరా చేయాలని, ఇలా చేయడం ద్వారా ఎంబి ఆర్టి పాల నాణ్యత పెరుగుదల కోసం దోహదపడు తుందని చెప్పడం జరిగింది. శ్రీజ పాలమిత్రల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జైకె (జపాన్ ఇంట ర్నేషనల్ కోపరేటివ్ ఏజెన్సీ) సంస్థ సహకారంతో శ్రీజ డైరీ వారు శ్రీజ విఐపి ట్రావెలర్ బ్యాక్ ఉచితంగా శ్రీజ పాలమిత్ర సభ్యులకు దాదాపు 20 మంది వరకు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ శిక్షణ కార్య క్రమంలో పాల్గొన్న శ్రీజ పాల మిత్రలు అందరూ శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూ సర్ ఆర్గనైజేషన్‌కి మరియు జైకా సంస్థ కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా సూపర్వైజర్ నాగరాజ్, మణి,వెటర్నరీ అసిస్టెంట్ మోహన్ యాదవ్, అశోక్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఏ ఐ సర్వీస్, పాలమిత్రలు పాల్గొనడం జరిగింది.

## యాదగుంట గ్రామంలో స్మశానవాటికను గుర్తించి కాపాడండి మహాప్రభు..



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 11:** వీకోటమండలం బైరిపల్లిగ్రామ పంచాయతీ యాదగుంట గ్రామములో ఉన్నటు వంటి స్మశాన వాటికను గుర్తించి ముళ్ల పదలను తొలగించి స్మశానానికి కంచ వేయించి మన్ను ఎవరో తరలించకుండా రక్షించాలని యాదుకుంట గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. కావున సంబంధిత రెవెన్యూఅధికారులు స్పందించి యాదుకుంట గ్రామంలోని దళితులకు సంబంధించిన స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని అధికారులను వేడుకుంటున్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణి కార్యక్రమం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్11:**



వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళుపల్లి రైతుసేవకేంద్రం వద్ద రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ పల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ దేవేంద్ర, పెరుమాళ్ళ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి.రామకృష్ణారెడ్డి, సర్పంచ్ శశికళ భర్త ఆనంద రెడ్డి, మారేపల్లి సర్పంచ్ అంబు రాసి, గొడుగుచింత సర్పంచ్ బాబు కుమారుడు డాక్టర్ మధు, గొడుగుచింత మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు, టిడిపి నాయకులు శ్రీనివాసులు, జయచంద్ర రెడ్డి, రామచంద్రయ్య మరియు వ్యవసాయ సిబ్బంది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143